జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్

మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్

శనివారం | 22 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 5



## కంది,పంట రైతుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా..

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 21, (ప్రజా జ్యోతి)*



కంది శనగా పంటలు సాగు చే సిన రైతుల సమస్యలను ప్ర భుత్వం దృష్టి తీసుకెళ్లి పరిష్క రించేందుకు కృషి చేస్తానని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం తాంసి మండలం హస్నాపూర్ రైతువేదిక లో రెడ్ గ్రామ్ దిగుబడి పై రైతులతో స మావేశం నిర్వహించి రెడ్ గ్రా మ్ పై రైతుల వివరాలను అడి గి తెలుసుకొని, తాంసి మండ లం హస్నాపూర్ తలమ డుగు మండలం కోదాడ గ్రామాలలో రెడ్ గ్రామ్ గోదాం లను పరిశీ లించిన అనంతరం ఆదిలా బా ద్ మండలం పొచ్చెర గ్రామం లో రైతులతో సమావేశం నిర్వ హించారు. పొచ్చెర గ్రామ శివా రు లో బెంగాలీ గ్రామ్ కేంద్రాన్ని సందర్శించి, తూకంను జిల్లా పాలనాధికారి రాజర్షి షా పరిశీ లించారు.తాంసి మండలం హ స్నాపూర్, తలమడుగు మండ లం కోదాడ గ్రామాలలో రైతు వేదికలో రైతులతో

మిగతా 2 లో...



# కీలక ఖనిజాల ఉత్పత్తి కోసం సింగరేణి శ్రీకారం

### కాలుష్య రహిత భారత్ కోసం కీలక ఖనిజాల ఉత్పత్తి అత్యవసరం


### కీలక ఖనిజాల లో భారత్ స్వయం సమృద్ధి సాధనకు కృషిచేద్దాం

### జాతీయస్థాయి కీలక ఖనిజాల సదస్సులో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

*రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):*

బ్యాటరీ వాహనాలు, సోలార్ విద్యుత్తు వినియోగం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో లిథియం, కోబాల్ట్, నికెల్ వంటి కీలకఖనిజాలకు అనూహ్య డిమాండ్ ఏర్పడుతోందని, ఈ విషయంలో భారత్ స్వయంసమృద్ధి సాధించడానికి ప్రభుత్వరంగ సంస్థలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ అభిప్రాయపడ్డారు.హైదరాబాద్ లో శుక్రవారం కీలక ఖనిజాలపై క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.2070 నాటికి భారత్ ను కర్బన ఉద్గార రహిత " నెట్ జీరో " దేశంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇది నెరవేరాలంటే దేశీయ ఖనిజ పరిశ్రమల వారు క్రిటికల్ మినరల్స్ (కీలక ఖనిజాల) ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కీలక ఖనిజాల పై పరిశోధన, అన్వేషణ, ఉత్పత్తి వంటి విషయాలలో ప్రభుత్వ సంస్థల మధ్య సమన్వయం, సహకారం ఎంతో అవసరం అన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగం, సాంప్రదాయేతర ఇంధన వనరుల రంగం, విద్యుత్ వాహనాలు, రక్షణ రంగాల్లో కీలక ఖనిజాల వినియోగం ఎంతో ఎక్కువగా ఉందని, ప్రస్తుతం ఈ ఖనిజాలను విదేశాలనుంచే ఎక్కువ శాతం

మిగతా 2 లో...



## రంజాన్ పండుగ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి...

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 21, (ప్రజా జ్యోతి)*

రంజాన్ పండుగ సందర్భంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా ఆదేశించారు.మార్చి 2వ తేదీ నుండి ప్రారంభమయ్యే రంజాన్ మాసంలో చేయాల్సిన ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో శుక్రవారం వీడియో కా న్ఫరెన్స్ హాలు లో సమావేశం నిర్వహించారు.ముస్లింలకు పవిత్ర మాసమైన రంజాన్ నెల మార్చి 2 నుంచి ప్రారంభం కా నున్న రంజాన్ నెలకు అన్ని ఏ ర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచిం చారు. మసీదులు, ఈద్గాల వ ద్ద నీటి వసతి, వీధి దీపాలు, నిరంతర కరెంటు సౌకర్యం, తదితర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.రంజాన్ నెలలో ముస్లిం సోదరుల

మిగతా 2 లో...

## జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు

### –కలెక్టర్ అభిలాష అభినవ్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి , ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి)*



ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ పై సిఈఓ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలోని నిర్మల్, భైంసా డివిజన్ లలోని మండల కేంద్రాలలో మొత్తం 46 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 21 లొకేషన్ లలోని పోలింగ్ కేంద్రాలను 8 రూట్లలో విభజించామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు కల్పిస్తున్నామని, ర్యాంప్, వీల్ చైర్, త్రాగునీరు, మెడికల్ సిబ్బంది ని అందుబాటులో ఉండేలా చర్యలు

మిగతా 2 లో...

## వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు రాకుండా చర్యలు చేపట్టాలి...

### –కలెక్టర్ అభిలాష అభినవ్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి , ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి)*



నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ అభిలాష అభినవ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వేసవి కాలంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో నీటి లభ్యత తగ్గడం, నీటి మట్టాలు పడిపోవడం వంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా మిషన్ భగీరథ ద్వారా త్రాగు నీరు అందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న జలాశయాలు, బోర్లు, చెరువుల స్థితిని సమీక్షించాలని,

మిగతా 2 లో...

# కీలక ఖనిజాల ఉత్పత్తి కోసం సింగరేణి శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి...)

దిగుమతి చేసుకుంటున్నామన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వారు 30 రకాల కీలక ఖనిజాల జాబితాని విడుదల చేశారని, వీటిని దేశీయంగా ఉత్పత్తి చేయడం కోసం, తద్వారా స్వయం సమృద్ధి సాధనకు పరిశ్రమలు కృషి చేయాలని పిలుపునిచ్చారని గుర్తుచేశారు. కనుక పెద్ద ఎత్తున పెరుగుతున్న డిమాండ్ కు తగ్గట్టుగా కీలక ఖనిజాలను దేశీయంగా ఉత్పత్తి చేయటం ఎంతో అవసరమని,ఈ సవాలను ఒక అవకాశంగా దేశీయ పరిశ్రమలు తీసుకోవలసి ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ కూడా కీలక ఖనిజ పరిశ్రమ రంగంలోనికి అడుగుపెట్టడానికి సంసిద్ధమయిందని పేర్కొన్నారు. సింగరేణి ఇప్పటికే ఈ విషయంలో ముందడుగు వేసి, జనవరి మొదటి వారంలో ఐఐటి హైదరాబాద్ వారితో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి విడుదలయ్యే ఫ్లై యాష్, క్లే ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ నుండి రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను వెలికి తీసే అంశంపై పరిశోధనలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. ఇకముందు సింగరేణి సంస్థ కేవలం బొగ్గు తవ్వకానికే పరిమితం కాకుండా కీలక ఖనిజాల అన్వేషణ మరియు ఉత్పత్తి రంగాల్లో కూడా అడుగు పెట్టనుందని తెలియజేశారు. సంస్థ తన వ్యాపార విస్తరణ కార్యక్రమంలో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నప్పటికీ కీలక ఖనిజాల విషయంలో దేశీయ స్వయంసమృద్ధికి ఇది ఉడతాభక్తిని దోహదపడుతుందని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సదస్సులో ఐఐటీ హైద రాబాద్ డైరెక్ట ర్ డాక్ట ర్ బి.ఎస్ .మూర్తి, సింగరేణి ఈడీ కోల్ మూమెంట్, జీ.ఎం కో–ఆర్డినేషన్ ఎస్. డి.ఎం.సుభాని, క్రిటిక ల్ మిన ర ల్స్ అసోసియేష న్ ఇండియా అధ్య క్షుడు డాక్ట ర్ చైత న్య మొయి గంగూలీ, మేనేజింగ్ డైరెక్ట ర్ సందీప్ హామిల్ట న్, సింగరేణి జీఎం లు మనోహర్, నారాయణరావు, మిథానీ, న్యూక్లియ ర్ ఫ్యూయ ల్ కార్పొరేష న్, వేదంతా తదితర కంపెనీల అధికారులు, ఐఐటి సంస్థల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## కంది,పంట రైతుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా



(మొదటి పేజీ తరువాయి...)

సమావేశం ఏర్పాటు చేశారు.వ్యవసాయ అధికారులు సైంటిస్టులు, తదితరుల ఈ కార్యక్రమం లో పా ల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లా డుతూ రైతులతో సమావేశ ఉద్దేశం రైతులు వేసిన కంది పంట పై ఎంత దిగుబడి రావ డం జరిగింది , తదితర అంశా ల పై వివిధ రైతులు చిన్న, మ ధ్య తరగతి, పెద్ద రైతులతో వారి అభిప్రాయాలు తీసుకోవడం జరిగిందన్నారు. వారికి రె డ్ గ్రామ్ సంబంధించిన ఎంత దిగుబడి వచ్చింది వారి అభి ప్రాయం ప్రకారం వారు చాలా వరకు ఆరు నుండి ఎనిమిది క్వింటాల్ వరకు ఎకరంకు దిగు బడి వచ్చింది అని చెప్పారు. ఇది ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి వారికి సరైన దిగుబడి వచ్చే విధంగా చర్యలు తీసుకో వడం జరుగుతుందని, జొన్న కూడా అన్ని భూములలో వే యడం జరిగిందని,జొన్న కు కూడా మంచి దిగుబడి వస్తుం దని, అది కూడా ప్రభుత్వ దృ ష్టి కి తీసుకెళ్లి రైతులకు లబ్ది చేకూరేలా మీ అందరి అభిప్రా యం తీసుకుని ప్రభుత్వం దృ ష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుం టాం అన్నారు.అనంతరం రైతు ల ఇళ్ళల్లో, గోదాం, చెన్లలో నిల్వ ఉన్న కంది పంటను, శనగ పంటను పరిశీలించారు. వ్యవసాయ అధికారి శ్రీధర్, సైంటిస్ట్, ఎంపిడిఓ, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి...

(మొదటి పేజీ తరువాయి...)

ప్రత్యేక ప్రా ర్థనలు దృష్టిలో ఉంచుకొని వా రికి ఉద్యోగ సమయాల్లో వెసులుబాటు కల్పించిందని, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేస్తున్న ముస్లిం ఉద్యోగులు మార్చి 2 నుంచి 31 వ తారీఖు వరకు సాయంత్రం 4 గంటలకే కార్యాలయ విధులు నిర్వహిం చుకొని ఇళ్లకు వెళ్లవచ్చని, ప్ర భుత్వం ఉత్తర్వులు జారీ చేసిం దన్నారు. సాయంత్రం నమాజ్, రోజాను దృష్టిలో పెట్టుకొని ప్ర భుత్వం ఈ నిర్ణయం తీసుకుం దన్నారు.ముఖ్యంగా శానిటేషన్ చేయించాలని, సీసీ కెమెరా లు ఏర్పాటు, మైనార్టీ స్కూల్ లో ఇఫ్తార్ విందు ఏర్పాట్లు, పవర్ ప్రాబ్లం లేకుండా పక డ్బందీ ఏర్పాట్లు చేయాలని, మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ఆర్ డి ఓ వినోద్ కుమార్, సంభందిత అధికారులు, తదితరులు పా ల్గొన్నారు.

## జిల్లాలో ఎమ్మెల్సి ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు...




(మొదటి పేజీ తరువాయి...)

తీసుకుంటున్నామని వివరించారు. ఓటరు స్లిప్ల లను పంపిణీ చేస్తున్నామని, ఎన్నికల సిబ్బందికి ఇప్పటికే శిక్షణలు అందించామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓలు రత్న కల్యాణి, కోమల్ రెడ్డి, జడ్పి సీఈఓ గోవింద్, డిపిఓ శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు రాకుండ చర్యలు చేపట్టాలి ..

(మొదటి పేజీ తరువాయి...)

తాగునీటి మూలాలను పరిశుభ్రంగా ఉంచి, తాగునీటి కొరత ఎదురవుతున్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా తాగునీరు అందించాల ఆదేశించారు. నీటి పొదుపు, సరైన వినియోగం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులు పంటలకు నీటి కొరత రాకుండా రైతులతో సమీక్షించి పరిస్థితులను పర్యవేక్షించాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అధిక ఉష్ణోగ్రతల వలన చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు, బాలింతలు, ఉపాధి హామీ కూలీలు, సిబ్బంది తగు జాగ్రత్తలు పాటించేలా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ప్రాథమిక కేంద్రంలో అవసరమైన మందులను ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎండాకాలంలో అటవీ ప్రాంతాలలో అగ్ని ప్రమాదాలు జరగకుండా అటవీ, సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలలోని ఆయా వార్డులలో త్రాగునీటి కొరతను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. బోరు బావులకు అవసరమైన మరమ్మత్తులు చేయించాలని సూచించారు. అలాగే డబుల్ బెడ్ గదుల ఇండ్ల ప్రాంతాలలో నీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన నీటిని నిరంతరం సరఫరా చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు త్రాగునీటి సమస్యలు రాకుండా ఆయా ప్రాంతాలలో నీటి తొట్టెలను ఏర్పాటుచేయాలని, వాటికి వేసవిలో వచ్చే జబ్బుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫైర్, పోలీస్ శాఖల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, జిల్లా అటవీశాఖ అధికారి నాగిని భాను, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి రాజేందర్, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, డిసిహెచ్ఓ సురేష్, కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్లు, ఎంపీడివో లు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మాతృభాష మన విజయానికి పునాది

**బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్**



బెల్లంపల్లి, ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి)

ఎవరు ఎంతటి ఎత్తులకు ఎదిగినా అందుకు ప్రాథమిక విద్యాభ్యాసం నుంచి ఉపయోగపడిన మాతృభాష పునాదిరాయిలా నిలుస్తుంది అనడంలో సందేహం లేదని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ అన్నారు. కళాశాల తెలుగు విభాగం అధ్యక్షులు తమటం రేణుబాబు గౌడ్ డాక్టర్, అధ్యాపకులు డాక్టర్ కంబాల మురళీకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం "అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని" నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాతృభాషా ఔన్నత్యం గురించి వక్తలు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పోటికి తగ్గట్లుగా అభ్యసించాలి. విద్యార్థులు మాతృభాషలో విద్యను అభ్యసిస్తూనే ప్రపంచ పోటీ వాతావరణానికి అనుగుణంగా ఇతర భాషలను, విజ్ఞానాన్ని కూడా అభ్యసించాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ పిలుపునిచ్చారు. కళాశాలకు ప్రతిరోజు హాజరవుతూ బాగా చదువుకోవాలని సూచించారు. తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఇంత చక్కగా కార్యక్రమాన్ని నిర్వహించినందుకు తమటం రేణుబాబు గౌడ్, డాక్టర్ కంబాల మురళీకృష్ణను అభినందించారు. ఎన్నో పోరాటాల ఫలితంగా మాతృభాషకు ప్రస్తుతం చక్కని ప్రాధాన్యం లభిస్తుందని వక్తలు గుర్తు చేశారు. అలా సాధించుకున్న మాతృభాష ఆవశ్యకతను మనం గౌరవించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, తెలుగు విభాగ అధ్యక్షులు తమటం రేణుబాబు గౌడ్, అధ్యాపకులు డాక్టర్ కంబాల మురళీకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపిద్దాం ..



నార్నూర్. (ప్రజాజ్యోతి 21 ఫిబ్రవరి):

నార్నూర్ ఉమ్మడి మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు డిసిసి అధ్యక్షులు విశ్వ ప్రసాద్,పిసిసి నాయకురాలు రావాలి రెడ్డి, ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం మరియు పట్టభద్రుల ఎన్నికల మేనిఫెస్టో విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టపద్రులను కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు దేవరావ్ లోకండే,సీనియర్ నాయకులు వుత్తం రాథోడ్, కర్మాన్కర్ బిరాజులాల్,యూత్ ఉపద్యకడు,మహమ్మద్,నసిర్,యువ కాంగ్రెస్ నాయకులు,కోరేల మహేందర్,కాంతరవ్ దుర్గే,జకీరుల ఖాన్,జాదవ్ కైలాష్ ,జకీర్ ఖాన్ మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



## 35 ఏళ్ల తరువాత ఒక చోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు



*కడెం,ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):*

నిర్మల్ జిల్లా కడెం మండల కేం ద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో 10 వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 35 ఏళ్ల తరువాత ఒక చోట కలిశారు. 1989-90 పదవ తరగతి బ్యా చ్ కు చెందిన పూర్వ విద్యార్థు లు కడెంలో శుక్రవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళ నం నిర్వహించారు. ఈ సంద ర్భంగా అప్పుడు వీరికి విద్య నేర్పిన గురువులను ఆహ్వా నించి శాలు వాలతో సన్మానిం చారు. అనంతరం అప్పుడు జరిగిన తీపి జ్ఞాపకాలను వారు నెమరువేసుకున్నారు.

## ముదోల్ లో జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

### ఎమ్మెల్యే పవార్ రామారావు తో కలసి ఎంపీ గోడం నగేష్ విస్తృత ప్రచారం



*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 21, (ప్రజా జ్యోతి)*

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆదిలాబా ద్ పార్ల మెంట్ సభ్యులు గోడం నగేష్ ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు తో కలిసి విస్తృతం గా పర్యటనలు చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.నిర్మల్ జిల్లా ముధోల్ నియోజక వర్గం లోని కుంటాల మండల కేంద్రం లోనీ ఉమ్మడి కరీంనగర్ - నిజా మాబాద్ - అదిలాబాద్ - మెద క్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల శాసనమండలి ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బల పరచిన అభ్యర్థులు సి.అంజిరె డ్డి (పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్య ర్థి) ని, మల్క కొమరయ్య ని (ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అ భ్యర్థి) ని గెలిపించేందుకు నిర్వ హిస్తున్న కార్యక్రమాలను గురించి సమీక్షించి చేపట్టవలసిన కార్యాచరణను వివరించారు.ఈ కార్యక్రమంలో ఆయా మం డలాల సీనియర్ నాయకులు పార్టీ పదాధికారులు కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంప పెట్టు కావాలి

### ఆదిలాబాద్ ఎంపీ జి.నగేష్

*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 21, (ప్రజా జ్యోతి)*

బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల గె లుపు రాష్ట్ర ప్రభుత్వానికి ఓ చెంపపెట్టు కావాలని ఆదిలా బాద్ పార్లమెంటు సభ్యులు గోడం నగేష్ పిలుపునిచ్చారు.ముధోల్ నియోజకవర్గం లోని కుబీర్ మండల కేంద్రంలో ఎ మ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదిలాబాద్ పార్ల మెంట్ సభ్యులు జి. నగేష్ ము ధోల్ శాస నసభ్యులు పవార్ రామారావు పటేల్ తో కలిసి శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపి మాట్లాడు తూ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతి ష్టాత్మకమైనవని రాష్ట్ర ప్రభు త్వానికి చెంప పెట్టులా తీర్పు ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జి ల్లా బిజెపి నాయకులు నియో జకవర్గ సీనియర్ నాయకులు మండల నాయకులు పదాధి కారులు తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడు తూ ఎమ్మెల్సీ ఎన్ని కల్లో బిజెపి అభ్యర్థులు గెలుపు ఖాయమని, పట్టభద్రులు, ఉ పాధ్యాయ ఎమ్మెల్సీ అ భ్యర్థు ల గెలుపుకు ప్రతి కార్యకర్త న డుం బిగించా లని ఆ గెలుపు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక చెం పపెట్టుల కావాలని అన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

### వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష





*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 21, (ప్రజా జ్యోతి)*

త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల కు ఏర్పాట్లు పకడ్బం దీగా పూర్తి చేయాలని తెలం గాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆ దేశిం చారు. శుక్రవారం నిజామా బా ద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాలతో కూడిన కరీం నగర్ శాసన మండలి ఉపా ధ్యాయ, పట్టభద్రుల నియోజ కవర్గాల ఎన్నికల పోలింగ్ ప్రక్రి యను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అవస రమై న అ న్ని చర్యలు తీసుకుంటు న్నామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. శుక్రవారం హైద రాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి, ఇతర ముఖ్య ఎన్నికల అధికా రులు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఇందులో జిల్లా కలె క్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, సబ్ కలెక్టర్ యువ రాజ్, ట్రైనీ కలెక్టర్ అబి గ్యాన్ తదిత రులు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుం డి పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఎన్ని కల పోలింగ్ నిర్వహణ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూ షన్ కేంద్రాల ఏర్పా టు, కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ కు బ్యాలెట్ బాక్సుల తరలింపు, పోస్టల్ బ్యాలెట్, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లు, పోలిం గ్ కేంద్రాలలో వసతులు, పోలీ సు బం దోబస్తు, ఓటరు ఫెసిలి టేషన్ సెంట ర్లు, ఎన్నికల ప్రవ ర్తనా నియమావళి అమలు, నిఘా బృందాల పనితీరు పర్య వేక్షణ తదితర అంశాలపై రా ష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఎన్నికల రిటర్నిం గ్ అధికారులు, సంబంధిత జిల్లాల కలెక్టర్లకు కీలక సూచన లు చేశారు. ఈ.సీ మార్గద ర్శకాల ప్రకారం ఎమ్మెల్సీ ఎన్ని కల పోలింగ్ నిర్వహణకు కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలిం గ్ కేం ద్రాలను క్షేత్రస్థాయిలో సంద ర్శించి సదుపాయాలను సరి చూసుకోవాలని అన్నారు. షా మియా నాలు, తాగునీరు, వీల్ చైర్ వంటి వస తులతో పాటు, ప్రతి పోలింగ్ స్టేషన్ లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉం చాలన్నారు. పోలింగ్ ఏర్పాట్ల పై చేపట్టిన చర్యల గురించి రాజకీయ పార్టీలకు, అభ్యర్థు లకు సమాచారం అందించా లని, సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలు అమ ల య్యేలా చూడాలన్నారు. పోలింగ్ ని ర్వహణలో భాగంగా డి స్ట్రిబ్యూషన్ కేంద్రాలను కట్టుది ట్టంగా ఏర్పాటు చే యాలని, విధులు నిర్వహించే పో లిం గ్ సిబ్బందికి అవసరమైన సదుపా యాలు కల్పించాలని సూచిం చారు. ఓటింగ్ ప్రక్రియ పూర్త యిన అనం తరం పోలింగ్ కేం ద్రాల నుంచి బ్యాలెట్ బాక్సుల ను కట్టుదిట్టమైన భద్రత నడు మ కరీంనగర్ లోని రిసె ప్షన్ సెం టర్ కు తరలించాలని సూ చిం చారు. బ్యాలెట్ పత్రాలు దెబ్బ తి నకుండా అవసరమైన అన్ని జాగ్ర త్తలు తీసుకోవాలని అన్నారు. బ్యాలె ట్ బాక్సులను, మెటీరియల్ ను పీ.ఓ, ఏ.పీ. ఓ లు తమ వెంట కరీంనగర్ రిసెప్షన్ సెంటర్ కు చేర్చాల్సి ఉంటుం దని, వారితో పాటు సూక్ష్మ పరిశీల కులు కూడా వె ళ్లేలా చర్యలు తీసుకో వాలని అ ధికారులను ఆదేశించారు. బ్యా లెట్ బాక్సుల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సి ద్ధం చే యాలని, పోలీసు బందో బస్తు మధ్యన వాటిని తరలిం చాలని, సెక్టోరల్ అధి కారులు క్రియాశీలక పాత్ర పోషిం చాల న్నారు. పోలింగ్ సిబ్బంది సకా లంలో పోలింగ్ కేంద్రాలకు చేరు కోవాలని, ఓటింగ్ పూర్తి పార దర్శ కంగా, ప్రశాంత వాతావర ణంలో స జావుగా జరిగేలా, పోలింగ్ కేంద్రాల లో వెబ్ కాస్టిం గ్ జరపాలని, ఆయా పోలింగ్ కేంద్రాలలో కొనసాగే ఓ టింగ్ ప్రక్రియను నిశితంగా పర్యవే క్షిం చాలని అన్నారు. పోలింగ్ ముగి సిన మీదట సాధ్యమైనంత త్వరగా బ్యాలెట్ బాక్సులను కరీంనగర్ లోని రిసెప్షన్ సెంట ర్ కు చేర్చేలా ప్రణాళి కాబద్ధం గా కృషి చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీ ఎస్పీ జీ వన్ రెడ్డి, ఆర్ డి ఓ వి నోద్ కుమార్, అధికారులు, పాల్గొ న్నారు.

## బిజెపి ఎమ్మెల్సీల గెలుపుతోనే సమస్యల పరిష్కారం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి

*బెల్లంపల్లి, ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి)*



రానున్న శాసన మండలి ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపిస్తేనే నిరు ద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని, శాసన మండ లిలో ప్రజల గొంతుక బలంగా వినిపించడానికి బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలి పించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు.ఈ నెల 27 న జరగనున్న శాసన మండలి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య ను శాసన మండలికి పంపాలని బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు, సిర్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి కొయ్యల ఏమాజి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాగజ్ నగర్ పట్టణంలో ఓటర్ల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. ఈ సంద ర్భంగా ఏమాజి మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి, ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాల్క కొమరయ్య బీజేపీ అభ్యర్థులుగా పోటీ చేస్తు న్నారని అన్నారు. శాసన మండలి లో ప్రజల గొంతుక వినిపించాలంటే వీరిని గెలిపించాలని కోరారు. డిగ్రీలు పూర్తి చేసుకొని ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న గ్రాడ్యుయేట్ ల సమస్యలు పరిష్కారం కావాలంటే బిజెపి ఎంఎల్ సి అభ్యర్థి అంజిరెడ్డి నీ గెలిపించాలని కోరారు. దేశంలో మోడీ నాయకత్వాన్ని బల పర్చడానికి బిజెపిని గెలిపించాలని అన్నారు. పట్టణ అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి అభ్యర్తించడం జరిగింది. ప్రైవేటు పాఠ శాల ఉపాధ్యాయులను కలిసి బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో బిజెపి జిల్లా కార్యదర్శి వీరభద్ర చారి, దెబ్బట్ శ్రీనివాస్, సీనియర్ నాయ కులు కేశవరెడ్డి, మంచిర్యాల జిల్లా కార్యదర్శి గోవర్ధన్, పట్టణ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నిదాలకంటే-అన్నదానం గొప్పది

*బెల్లంపల్లి, ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి)*

మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణం శుక్రవారం రోజున పల్లె టూరి బస్టాండ్ ప్రాంతంలో అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజేక్ట్ మరియు టెక్నో డాన్స్ అకా డమీ ఆద్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 315వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు దాతల కోరికపై జునుగు లక్ష్మి జ్ఞాపకార్థంగా వారి కు టుంబ సభ్యుల పూర్తి సహకారంతో అన్నదాన కార్య క్రమము యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డ కూలీలకు,బాటసారులకు సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్న దాత ప్రాజేక్ట్ వ్య వస్థాపకులు అజ్మీరా మోహన్



మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 315వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్య వాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,హనుమాండ్ల సాయి,యం డి యుసుఫ్,చెం దుపట్ల లింగమూర్తి పాల్గొన్నారు.

# మెప్మాలో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి

## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ

*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 21, (ప్రజా జ్యోతి)*



వేద మహిళలను ఆదుకోవల సిన పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) లో జరుగుతున్న అవి నీతి అక్ర మాలపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించి అ వినీతి అక్రమాలకు పాల్పడిన అధికారులను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అ ధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఆర్థికంగా సామాజికం గా ,పేదరికంలో ఉన్న మహిళలను ఆర్థికంగా తీర్చిదిద్దడం కోసం ఏర్పాటు చేసిన మెప్మాలో పట్టణ ప్రాంతంలో అనేక అవినీతి అక్రమా లు చోటు చేసుకుంటున్నాయ ని ఆయన పేర్కొన్నారు. గత పది రోజులుగా ఒక ప్రముఖ దిన పత్రిక ప్రజా జ్యోతి లో వస్తున్న వరుస కథనాలకు ఆయ న స్పందించారు. మెప్మాలో జరుగుతున్న అక్రమాలపై సమ గ్ర విచారణ జరిపించాలని ఆ యన డిమాండ్ చేశారు. శుక్ర వారం స్థానికంగా ఆయన ప్రజా జ్యోతి తో మాట్లాడుతూ ఆది లాబాద్ మెప్మాలో అనేక అవి నీతిక్రమాలు చోటు చేసుకుం టు న్నట్లు తమ దృష్టికి కూడా వచ్చిందని, అనేక మంది స్వ యం సహాయక సంఘ సభ్యు లు, మహిళలు తమ దృష్టికి తీసుకువచ్చారని ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రజా జ్యోతిలో వచ్చిన వరుస కథ నాలను పరిశీలించి వాటిపై వి చారణ జరిపించాలని, అవినీ తి అక్రమాలకు పాల్పడిన జి ల్లా అధికారులను తక్షణమే విధుల నుంచి తొలగించాలని ఆ యన డిమాండ్ చేశారు. మె ప్మా లో జరుగుతున్న అవినీతి అక్రమాల కథనాలు క్రమం త ప్పకుండా వస్తున్నప్పటికీ జిల్లా కలెక్టర్ స్పందించకపోవడం సోచనీయమన్నారు. పేదలను ఆ దుకోవాల్సిన ఆ సంస్థలో పేద ల పొట్ట కొడుతున్న అధికారు లపై చర్యలు తీసుకోవడంలో జిల్లా అధికారులు ఎందుకు వెనుకంజ వేస్తున్నారని ఆయ న ప్రశ్నించారు. ఇందులో మరి కొంతమంది జిల్లా అధికారుల హస్తం కూడా ఉన్నట్లు ఆయన అనుమానం వ్యక్తం చేశారు.ఈ అవినీతి అక్రమాలను పక్కదో వ పట్టించేందుకు కొందరు అధి కారులు ప్రయత్నాలు జరుపు తున్నార ని, ఈ అవినీతి అక్ర మాలను కప్పి పుచ్చుకునేందు కు తీవ్ర ప్రయత్నాలు జరుపు తున్నారని ఆయన అన్నారు. ఒకరిద్దరి జిల్లా అధికారులు సై తం కింది స్థాయి సిబ్బందిని పర్సంటేజీల కోసం అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పర్సంటేజీలు ఇవ్వనిదే ఏ పని ముట్టడం లేదని, రుణాలు కూ డా మంజూరు చేయడం లేదని ఆయన ఆరోపించారు. పేదరి కాన్ని నిర్మూలించేందుకు కృషి చేయవలసిన సంస్థ మరింత పేదరికాన్ని పెంచి పోషిస్తుందని దుయ్యబట్టారు. స్త్రీ నిధి రుణా ల మంజూరులో భారీ ఎత్తున అక్రమాలు చోటు చేసు కున్నా యని అన్నారు. సివో ల భర్తిలో సైతం అక్రమాలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. బ్యాంకు లింకేజీ రుణాలు మహిళా సం ఘాలకు, పేదలకు ఇవ్వాల్సి ఉండగా అంతగా అవి పేదల ధరికి చేరడం లేదని, పెద్దల ధ రికీ చేరుతున్నాయని, అనే క మంది ఉద్యోగస్తులు, వ్యాపార స్తులకు బ్యాంకు లింకేజీ రుణా లతో పాటు స్త్రీ నిధి రుణాలు కూడా మంజూరు చేశారని ఆయన పేర్కొన్నారు. రుణాల మంజూరులో అధికారులు ప్రదర్శిస్తున్న చేతివాటం వల్ల పేద మహిళలు తీవ్రంగా నష్ట పోతున్నారని, ఆ నష్టాన్ని వడ్డి తో సహా పేద మహిళలు భరిం చాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. ఈ రుణ బకాయిలను చెల్లించేందుకు మరికొన్ని అప్పులు చేయాల్సి వస్తోందని ఆయన వాపోయా రు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసు కొని మెప్మా లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి అక్రమాలకు అవినీ తికి పాల్పడుతున్న అధికారు లను కఠినంగా శిక్షించాలని, లే ని పక్షంలో దశలవారీగా ఆం దోళన కార్యక్రమాలు చేపడతా మని హెచ్చరించారు.

## 27న మాదిగ హక్కుల దండోరా మహాసభలు



*బెల్లంపల్లి, ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి)*

మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మహాసభలు ఈ నెల ఫిబ్రవరి 27, 28 తేదీల్లో హైదరాబాద్ లో నిర్వహిస్తునట్లు రిటైర్డ్ సీబీ సీఐడీ డీఎస్పీ పుల్యాల రవికుమార్ అన్నారు. శుక్రవారం ఆయా మహాసభల పోస్టర్ ను ఆయన బెల్లంపల్లిలో విడుదల చేశారు. ఈ మహాసభలకు మాదిగలందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకునూరి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి లేకుండా ప్రణాళికలు రూపొందించాలి



*బెల్లంపల్లి, ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి)*

రానున్న వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా నిరంతరం తాగు నీరు సరఫరా చేసే విధంగా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తో కలిసి కార్యాలయ రిజిస్టర్లు, ప్రజాపాలన సేవ కేంద్రాలను పరిశీలించారు.పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.

## రెండో రోజుకు చేరుకున్న లోకో పైలట్ల నిరసన



*బెల్లంపల్లి, ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి)*

రైల్వేలో విధులు నిర్వహిస్తున్న లోకో పైలట్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బెల్లంపల్లి రైల్వేస్ లోకో పైలెట్లు చేస్తున్న నిరసన దీక్ష శుక్రవారం రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా లోగో పైలెట్ల సంఘం నాయకులు పటేల్, వివేకులు మాట్లాడుతూ రైల్వేలోని అన్ని విభాగాలకు అమలు చేస్తున్న రన్నింగ్ అలవెన్స్ 25 శాతాన్ని రన్నింగ్ స్టాప్ కు ఇవ్వాలని కోరారు. బదిలీల ప్రక్రియ వేగవంతంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు

## తెలంగాణా గురుకుల ప్రవేశ పరీక్ష

*ఫిబ్రవరి 21, సిర్పూర్(టి)ప్రజాజ్యోతి*



ఫిబ్రవరి22తెలంగాణా గురుకులాల్లో ఐదవ తరగతి నుండి తొ మ్మిదవ తరగతుల వరకు ప్రవేశ పరీక్ష ఈనెల 23 వ తేది, ఆదివారం ఉంటుందని సిర్పూర్– టి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల ప్రిన్సిపాల్ & జిల్లా సమన్వయ అధికారి డి.శ్రీనివాసరావు పత్రికాముఖంగా తెలిపారు. సి ర్పూర్ టి పట్టణంలో మొత్తం మూడు పరీక్షా కేంద్రాలలో ఈ గు రుకుల ప్రవేశ పరీక్షలు జరుగుతాయని,విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు హాజరు కానున్నారని ప్రిన్సిపాల్& జిల్లా సమన్వయ అధికారి డి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష వ్రాయ బోయే విద్యార్థులు తమ హాల్ టికెట్స్ తో పాటు బ్లూ ఇంకు/బ్లాక్ ఇంకు పేన్, తప్పులు ఉంటే ఆధార్ కార్డుతో ఫిబ్రవరి చేరుకోవాలని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్& జిల్లా సమన్వయ అధికారి డి శ్రీనివాసరావు తెలిపారు.

## మంచి విద్య బోధన చేసి నాణ్యమైన భోజనం పెట్టాలి!



*జన్నారం ఫిబ్రవరి 21( ప్రజా జ్యోతి )*

హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు మంచిగా విద్య బోధన చేసినాణ్యమైన భోజనం పెట్టాలని మంచిర్యాల జిల్లా జన్నారం మండల ఎంపీడీవో ఉమర్ షరీఫ్ సూచించారు. శుక్రవారం ఉదయం జన్నారం మండలంలోని హాస్టల్ తండా గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆశ్రమ పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు మంచిగా విద్య బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే నర్సరీ, తదితర వాటిని పరిశీలించారు. ఎండ తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా మొక్కలకు నీరు పోసి కాపాడాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో రవీందర్, పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించడమే పోలీసుల కర్తవ్యం!

*జన్నారం: ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి )*



ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యమని మంచిర్యాల జిల్లా జన్నారం మండల ఎస్సై గుండేటి రాజవర్ధన్ అన్నారు. శిక్షణలో భాగంగా గురువారం ఉదయం జన్నారం పట్టణం లోని పోలీస్ స్టేషన్ ను 2024 బ్యాచ్ కాళేశ్వరం జోన్ మరియు బాసర జోన్ కి చెందిన 55 మంది ప్రొబిషనరీ ఎస్సైలు సందర్శించారు. అనంతరం టి డీ సి సెంటర్లో ట్రైనీ ఎస్సై లతో ఏర్పాటు చేసిన సమావేశంలో జన్నారం మండలం ఎస్సై మాట్లాడుతూ ప్రజలతో మమేకమై పని చేయడమే పోలీసుల ప్రధాన కర్తవ్యం అని, నేరాలను అదుపు చేస్తూ శాంతిభద్రతలను కాపాడే విధంగా విధులను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐలు, పోలీసులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఆహ్వానం

### లోక కల్యాణర్థం మహాలింగార్చన

*బెల్లంపల్లి, ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి)*



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అంగరంగ వైభవంగా మహలింగార్చన లోక కళ్యాణం కొరకు సనాతన హైందవ ధర్మ పరిరక్షణ దేవాలయాల పరిరక్షణ కొరకు తాండూర్ పట్టణంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వ రి దేవాలయం నందు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శు లు బోనగిరి చంద్రశేఖర్ కెశెట్టి సంతోష్ కుమార్ తెలిపారు స్వస్తిశ్రీ క్రోధి నామ సంమాఘు బహుళ త్రయోదశి తేది 26.02.2025 మహాశివరాత్రి బు ధవారం రోజున సాయంత్రం 5 గంటల నుండి ధర్మ రక్షణ దేవాలయాల ప రిరక్షణ కొరకు రక్షోఘ్నసూక్త సంపుటీకరణ సహిత మహాలింగార్చన ఇట్టి కార్యక్రమానికి ఎటువంటి టికెట్టు కాని విరాలాలు కాని చెల్లించే అవసరం లేదు పరిపూర్ణ భక్తి శ్రద్ధలే మూల్యంగా సహనము సంయమనమే అలంకారంగా సాగే ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం వహించే అవకాశం ఉన్నందున ప్రతీ ఒక్కరు పాల్గొని పరమేశ్వరుడి కృపకు పాత్రులు కాగలరు ఈ కార్యక్రమము సాయంత్రం 5 గంటల నుండి రాత్రి లింగోద్భవ సమయం వరకు ప్రముఖ వేద పండితులు ఉపాసకుల ఆధ్వర్యంలో కొనసాగుతుందనీఉపాసకులు ముసునూరి కిరణ్ శర్మ అప్పాల సాయిరాం శర్మ ముద్దు ప్రణవ శర్మ ముద్దు విశ్వనాథ శర్మ గూడెపు రామకిషన్ శర్మ ఆలయ అర్చకులు దహగం వినాయక శర్మ మాధవి దహగం శ్రీనివాస్ శర్మ అంకిత కార్యస్థలం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయం తాండూర్ బస్టాండ్ దగ్గర విద్యా భారతి పాఠశాల ముందర అని ఇట్టి కార్యక్రమంలో ఎవరైనా పాల్గొనవచ్చని ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు.